**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు : 8328649322, 9398236146.

**తొవ్వ** స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 318 | మంగళవారం 24-06-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.

## అవినీతి సొమ్ముతో విదేశాల్లో 'చానళ్లు'

### వాటితో కాంగ్రెస్ సర్కారుపై దుష్ప్రచారం: సీతక్క

హైద్రాబాద్ : దుబాయ్ సహా విదేశాల్లో పెద్ద సంఖ్యలో సోషల్ మీడియా చానళ్లను నెలకొల్పిన బీఆర్ఎస్.. అబద్ధాలను ప్రచారం చేస్తూ తెలంగాణలో కాంగ్రెస్ సర్కారును అప్రతిష్ఠ పాలు చేస్తోందని మంత్రి సీతక్క మండిపడ్డారు. అవినీతి సొమ్ముతో విచ్చలవిడిగా ఏర్పాటు చేసిన చానళ్లతో కేటీఆర్ రేయింబవళ్లు అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. దుబాయ్ పర్యటనలో ఉన్న సీతక్క అక్కడ తనను కలిసిన కాంగ్రెస్ కార్యకర్తలతో మాట్లాడారు. కేవలం అబద్ధాలను నమ్మి బీఆర్ఎస్ రాజకీయాలను నడుపుతోందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో కేటీఆర్ అబద్ధాల ఫ్యాక్టరీని నడుపుతున్నారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏ రాష్ట్రంలో లేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని చెప్పాడు. వాటిని ప్రజా క్షేత్రంలోకి తీసుకెళ్లి ప్రచారం చేయడంలో పార్టీ యంత్రాంగం క్రియాశీలంగా వ్యవహరించాలని కోరారు. కేరళలో కాంగ్రెస్ పరిశీలకురాలిగా సీతక్క చేసిన కృషిని అభినందిస్తూ కేరళ కాంగ్రెసకు చెందిన ప్రవాసీ అభిమానులు ఆమెను సత్కరించారు.

# బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకొని తీరతాం

- రాష్ట్రానికి రావాల్సిన ఒక్క నీటి చుక్కనూ వదులుకోం - బనకచర్లపై జూలై మొదటివారంలో సీఎల్పీ సమావేశం
- బీఆర్ఎస్ హయాంలోనే ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన - కాళేశ్వరం చరిత్రనంతా ఘోష్ కమిషన్ ముందుంచుతాం
- ఒలింపిక్స్‌లో పతకాలే లక్ష్యంగా నూతన క్రీడా విధానం - మహబూబ్‌నగర్‌లో ట్రిపుల్‌ఐటీ, 1080 సీట్లతో ప్రవేశాలు
- ప్రతి జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి విగ్రహం - సంగారెడ్డిలో రెండు కొత్త మునిసిపాలిటీల ఏర్పాటు
- ఆర్థిక అభివృద్ధికి నిపుణులతో సలహా మండలి - 2035 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం
- డిసెంబరు 9న రైజింగ్ విజన్-2047 ఆవిష్కరణ - క్యాబినెట్ నిర్ణయాలు.. మంత్రి పొంగులేటి వెల్లడి



హైదరాబాద్, జూన్ 23: గోదావరిపై ఏపీ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టును వ్యతిరేకించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలిగించే ప్రాజెక్టులను ఒప్పుకొనేది లేదని, గోదావరిలో రాష్ట్ర వాటాలో ఒక్క చుక్క నీటిని కూడా వదులుకోకూడదని తీర్మానించింది. ఈ మేరకు బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకునేందుకు చట్టపరంగా, న్యాయపరంగా అన్ని చర్యలు చేపట్టాలని, అన్ని వేదికలను ఉపయోగించుకోవాలని క్యాబినెట్ తీర్మానించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం మంత్రిమండలి సమావేశం ముగిసిన అనంతరం క్యాబినెట్ నిర్ణయాలను ఆయన వెల్లడించారు. బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని ఇప్పటికే కేంద్ర జలవనరుల శాఖ మంత్రిని సీఎం రేవంత్, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ స్వయంగా ఢిల్లీకి వెళ్లి కలిసి విజ్ఞప్తి చేశారని ఆయన గుర్తు చేశారు. వాస్తవానికి బనకచర్లకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే శంకుస్థాపన జరిగిందని, దానిని అడ్డుకోలేని అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు ఇప్పుడు మసి పూసి మారేడుకాయ చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంలో మాజీ ముఖ్యమంత్రి, మాజీ మంత్రులు చేస్తున్న ఆరోపణలను ఖండిస్తున్నామన్నారు. బనకచర్లకు సంబంధించిన పూర్తి వివరాలను జూలై మొదటివారంలో రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులందరికీ ప్రజెంటేషన్ ద్వారా వివరించాలని నిర్ణయించామన్నారు. గోదావరి–బనకచర్లపై ఇప్పటివరకు జరిగిన పరిణామాలు, భవిష్యత్తు కార్యాచరణకు సంబంధించి జూలై మొదటివారంలో సీఎల్పీ సమావేశం నిర్వహించాలని క్యాబినెట్ నిర్ణయించినట్లు తెలిపారు.

**కాళేశ్వరంపై కమిషన్‌కు నివేదిక..**

కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖపై క్యాబినెట్ చర్చించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కమిషన్‌కు చెప్పాల్సిన పూర్తి విషయాలను ఆధారాలతో ప్రభుత్వం తరఫున ఈ నెల 30లోపు నివేదిక అందజేస్తామన్నారు. గత ప్రభుత్వంలో కాళేశ్వరంపై క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు ఉద్దేశం, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించిందా? లేక ఇతర విషయాలు ఏమైనా ఉన్నాయా? అనుమతులకు సంబంధించిన పూర్తి వివరాలు, క్యాబినెట్ సబ్ కమిటీలో చర్చించిన అంశాలు, గతంలో రిటైర్డ్ ఇంజనీర్లు ఇచ్చిన నివేదిక, ప్రాజెక్టు కట్టాల్సిన చోటు, కట్టిన చోటు, సబ్ కమిటీ ఇచ్చిన నివేదిక, ఆ సమయంలో క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలను అమలు చేశారా, లేదా అనే పూర్తి వివరాలను ప్రభుత్వ పక్షాన కమిషన్‌కు లిఖితపూర్వకంగా అందించాలని మంత్రిమండలి తీర్మానించినట్లు వివరించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో సీనియర్ అధికారులకు ఈ బాధ్యతను అప్పగించామన్నారు. ఇక ఈ వానాకాలం పంటలకు రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతులకు రికార్డు వేగంతో విజయవంతంగా అందించిందని తెలిపారు. ఈ శుభ సందర్భాన్ని మంగళవారం రైతుల సమక్షంలోనే ఉత్సవంగా జరుపుకోవాలని క్యాబినెట్ నిర్ణయించిందని చెప్పారు.

**ప్రతి జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి విగ్రహం..**

రాష్ట్రంలోని ప్రతి జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, సోనియాగాంధీ పుట్టినరోజైన డిసెంబరు 9వ తేదీలోపు అన్ని జిల్లాల్లో ఈ విగ్రహాలను ఆవిష్కరించాలని నిర్ణయించినట్లు పొంగులేటి తెలిపారు. ఇక హైదరాబాద్ చుట్టూ నిర్మించబోయే రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం అలైన్‌మెంట్ ప్రతిపాదనలను క్యాబినెట్ ఆమోదించిందని చెప్పారు. ఆర్ అండ్ బీ విభాగం తయారు చేసిన మూడు ప్రతిపాదనలను ఈ సందర్భంగా క్యాబినెట్ పరిశీలించిందని, చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201 కిలోమీటర్ల పొడవు ఉండే అలైన్‌మెంట్‌కు తుది ఆమోదం తెలిపిందని వెల్లడించారు. దీంతోపాటు రాష్ట్ర పునర్విభజన చట్టంలో అపరిష్కృతంగా ఉన్న అంశాలపై రెండు తెలుగు రాష్ట్రాల అధికారుల ఉన్నతస్థాయి కమిటీ సమావేశంలో చర్చించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇక ప్రతినెలా రెండుసార్లు మంత్రివర్గం సమావేశం ఉంటుందని, అందులో తీసుకున్న నిర్ణయాలను ప్రతి మూడునెలలకోసారి సమీక్షించాలని తీర్మానించామని అన్నారు. సంగారెడ్డి జిల్లాలో ఇంద్రేశం, జిన్నారంలను మునిసిపాలిటీలుగా ఏర్పాటు చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. ఈ రెండు మునిసిపాలిటీల్లోని పోస్టులతోపాటు మొత్తం 316 పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపిందన్నారు.

## ఇజ్రాయెల్- ఇరాన్ యుద్ధం ముగిసింది..

### ప్రకటించిన డొనాల్డ్ ట్రంప్



**ఇజ్రాయెల్ :** ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య 12 రోజులుగా సాగుతున్న యుద్ధానికి ముగింపు పడిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇందుకు అంగీకరించిన రెండు దేశాలకు అభినందనలు కూడా తెలిపారు. 'ఇకపై అంతా అనుకున్నట్టే జరుగుతుందని భావిస్తున్నా.. జరుగుతుంది కూడా. ఈ 12 రోజుల యుద్ధాన్ని ముగించినందుకు.. ముగించే ధైర్యసాహసాలు, ఇంటెలిజెన్స్‌ను కనబరిచిన ఇరు దేశాలకు శుభాకాంక్షలు' అని ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో రాసుకొచ్చారు. కాల్పుల విమరణ దశలవారీగా జరుగుతుందని ఆయన చెప్పే ప్రయత్నం చేశారు. తొలుత ఇరాన్ కాల్పుల విరమణ ప్రారంభిస్తుందని, ఆ తరువాత 12 గంటలకు ఇజ్రాయెల్ కూడా దాడులను ఆపేస్తుందని అన్నారు. ఈ ఒప్పందాన్ని ఇరు దేశాలు గౌరవిస్తాయని కూడా తెలిపారు. యావత్ మధ్య ప్రాచ్యాన్ని నాశనం చేయగల ఈ యుద్ధం కొన్నేళ్ళ పాటు జరిగి ఉండేదని, కానీ అలా జరగలేదని చెప్పుకొచ్చారు. ఇరు దేశాలకు , మధ్య ప్రాచ్య ప్రాంతానికి దేవుడి దీవెనలు ఉంటాయని కూడా అన్నారు. ఈ విషయంలో ఇజ్రాయెల్ అధికారికంగా ఇంకా స్పందించలేదు. అయితే, ఇరాన్ మళ్లీ దాడులకు దిగనంతకాలం కాల్పుల విరమణ తమకు అంగీకారమేనని ఇజ్రాయెల్ పేర్కొన్నట్టు వైట్ హౌస్ వర్గాలు తెలిపాయి.

## మూడు రోజుల పాటు నగరంలో వర్షాలు



హైదరాబాద్ సిటీ: నగరంలో వాతావరణం చల్లబడింది. సోమవారం పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది. మరో మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని బేగంపేట వాతావరణశాఖ అధికారులు తెలిపారు. కాగా, సోమవారం రాజేంద్రనగర్, మల్కాజిగిరి ముషీరాబాద్, ఉప్పల్, షేక్‌పేట, అల్వాల్, మారేడ్‌పల్లి, శేరిలింగంపల్లి బాలానగర్ ప్రాంతాల్లో తేలికపాటు జల్లులు కురిశాయి. ఇదిలాఉండగా మంగళ, గురువారం రెండు రోజుల పాటు హైదరాబాద్, మేడ్చల్–మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీచేసింది. 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఉపరితల గాలులు ఉత్తర దిశగా గంటకు 6–10 కిలోమీరట్ల వేగంతో వీస్తాయని అధికారులు తెలిపారు.

# రఘునందన్.. నిన్ను చంపేస్తాం

- బీజేపీ ఎంపీకి మావోయిస్టుల పేరిట బెదిరింపు ఫోన్‌కాల్
- డీజీపీ, సంగారెడ్డి ఎస్పీకి రఘునందన్‌రావు ఫిర్యాదు
- 'ఆపరేషన్ కగార్'పై ఇటీవల మాట్లాడిన రఘునందన్



**సంగారెడ్డి/కీసర, జూన్ 23:** బీజేపీ నేత, మెదక్ ఎంపీ రఘునందన్‌రావుకు మావోయిస్టుల పేరిట బెదిరింపు ఫోన్‌కాల్ వచ్చింది. సోమవారం మేడ్చల్ జిల్లా దమ్మాయి గూడలో ఓ పాఠశాలలో అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి రఘునందన్ హాజరై మధ్యాహ్న భోజనం చేస్తుండగా ఫోన్ చేసిన ఆగంతకుడు, "జాగ్రత్తగా ఉండు...లేదంటే నిన్ను ఈరోజే చంపేస్తాం' అంటూ హెచ్చరించాడు. తాను ఎంపీ పీఏను మాట్లాడుతున్నానని చెప్పగానే కాల్ కట్ చేశాడు. ఆ తర్వాత కొద్దిసేపటికే మళ్లీ కాల్ చేసి, "మీ ఎంపీని ఈరోజు చంపేస్తారు. మధ్యప్రదేశ్ నుంచి దళాలు వస్తున్నాయి. రాత్రి 12 గంటల వరకు చేరుకుంటారు. జాగ్రత్తగా ఉండమని చెప్పు" అంటూ హెచ్చరించాడు. రెండోసారి వచ్చిన ఫోన్‌కాల్ సంభాషణను రఘునందన్‌రావు రికార్డు చేయించారు. వెంటనే డీజీపీతోపాటు సంగారెడ్డి ఎస్పీకి ఫోన్‌ద్వారా ఫిర్యా దు చేశారు. కాగా, ఈ కాల్‌ను ఇంటర్నెట్ నుంచి చేసినట్లుగా ప్రాథమికంగా నిర్ధారించినట్లు సంగారెడ్డి ఎస్పీ పరితోశ్ పంకజ్.. ఎంపీకి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై పోలీసులు ప్రత్యేక బృందాలతో విచారణ జరుపుతున్నారు. ఆగంతకుడు మధ్యప్రదేశ్ అంటూనే స్పష్టమైన తెలుగులో మాట్లాడడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఎవరైనా ఆకతాయిలు ఫేక్ కాల్ చేశారా? లేక రఘునందన్ అంటే పడనివాళ్లు ఈ పనికి పాల్పడ్డారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**ఆపరేషన్ కగార్‌పై మాట్లాడినందుకేనా?**

మావోయిస్టుల ఏరివేతకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌కు మద్దతుగా రఘునందన్‌రావు ఇటీవల పలు సందర్భాల్లో మాట్లాడారు. అందు కే ఆయనకు బెదిరింపు కాల్ వచ్చిందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే మావోయిస్టులు తమ చేతుల్లో తుపాకులు పట్టుకొని చర్చలకు పిలవాలని కోరడం సమంజసంకాదని, ఆయుధాలు వదిలి చర్చలకు రావాలని తాను అన్నట్లుగా రఘునందన్ 'ఆంధ్రజ్యోతి'కి చెప్పుకొచ్చారు. కానీ, ఫోన్ చేసిన వ్యక్తి ఈ విషయాన్ని ప్రస్తావించకపోవడం గమనార్హం. కాగా, బెదిరింపు ఫోన్‌కాల్ వచ్చినప్పటికీ రఘునందన్ తన ముందస్తు షెడ్యూల్ ప్రకారం మెదక్ జిల్లా చేగుంట పర్యటనకు వెళ్లారు.

# స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లు 30 రోజుల్లో తేల్చేస్తాం!

- హైకోర్టును గడువు అడిగిన రాష్ట్ర ప్రభుత్వం
- కోటా ఖరారైన 60 రోజుల్లో ఎన్నికలు నిర్వహిస్తాం: ఎన్నికల సంఘం
- సర్పంచ్‌ల పదవీకాలం ముగిసేలోపే జరపాలి కదా?.. ఇంకెంతకాలం?: హైకోర్టు
- సుప్రీంకోర్టు నిర్దేశించిన ట్రిపుల్ టెస్ట్ మేరకే చర్యలు తీసుకున్నామని ప్రభుత్వ వివరణ
- మాజీ సర్పంచ్‌ల పిటిషన్లపై తీర్పు రిజర్వు




**హైదరాబాద్, జూన్ 23:** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా వివిధ వర్గాలకు రిజర్వేషన్లు ఖరారు చేసి, ప్రకటించడానికి 30 రోజుల గడువు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు విజ్ఞప్తి చేసింది. 30 రోజుల్లో తన బాధ్యతలను నెరవేర్చి రాష్ట్ర ఎన్నికల సంఘానికి(ఎసఈసీ) తమ సమ్మతి(కాంకరెన్స్) తెలియజేస్తామని చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతను నెరవేర్చాక 60 రోజుల్లో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేస్తామని ఎన్నికల సంఘం హైకోర్టుకు తెలిపింది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ విషయంలో అటు రాష్ట్ర ప్రభుత్వానికి, ఇటు ఎన్నికల సంఘానికి ఆసక్తి కొరవడిందని పిటిషనర్లు అయిన మాజీ సర్పంచులు హైకోర్టుకు నివేదించారు. నల్గొండ జిల్లా తాకట్లెపల్లి మండలం పీకే మల్లేపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచి కొప్పుల పార్వతి, నల్గొండ జిల్లాలోని మరో ఐదుగురు తాజా మాజీ సర్పంచులు గ్రామ పంచాయతీ ఎన్నికలు సత్వరమే నిర్వహించాలని కోరుతూ 2024 జనవరి 31న పిటిషన్లు దాఖలు చేశారు. సదరు పిటిషన్‌లు పలుమార్లు వాయిదాపడి తాజాగా సోమవారం జస్టిస్ టీ మాధవీదేవి ?ఏకసభ్య ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చాయి. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది జె.ప్రభాకర్ వాదించారు. "2024 జనవరి 31తో పంచాయతీల పదవీకాలం పూర్తయింది. ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం, ఎస్ఈసీ చొరవ చూపించడం లేదు. ఆలస్యానికి కారణం తాము కాదంటూ పరస్పరం ఒకరిపై ఒకరు నెపం వేసుకుంటున్నారు. పంచాయతీల పదవీకాలం ముగిసే లోపే ఎన్నికలు నిర్వహించాలని రాజ్యాంగం, పంచాయతీరాజ్ చట్టం నిర్దేశిస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ముందుకు రాకపోతే రాష్ట్ర ఎన్నికల సంఘం హైకోర్టును ఆశ్రయించాలని సుప్రీంకోర్టు ఒక తీర్పులో పేర్కొంది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆ పని ఎందుకు చేయడం లేదు?" అని న్యాయవాది ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏఏజీ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపించారు. ఎన్నికల నిర్వహణలో ఆలస్యమైన మాట వాస్తవమే అయినప్పటికీ దానికి బలమైన కారణాలు ఉన్నాయని చెప్పారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడానికి సుప్రీంకోర్టు నిర్దేశించిన ట్రిపుల్ టెస్ట్ పద్ధతిలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, దానికి కొంత సమయం పట్టిందని తెలిపారు.సుప్రీం చెప్పినట్లుగా కేవలం రిజర్వేషన్లు నిర్ధారించేందుకే డెడికేటెడ్ బీసీ కమిషన్ వేశామని, శాస్త్రీయంగా బీసీల లెక్కలు తీశామని, ఇక రిజర్వేషన్ల ప్రకటనే మిగిలిందని వివరించారు. మరో 30 రోజుల సమయం ఇవ్వాలని కోరారు.

# శిథిలావస్థకు చేరుకున్న పాఠశాల భవనం,

**బిబిరెండు గదులు 40 మంది పిల్లలు ముగ్గురు టీచర్లు, - బిబిమరుగుదొడ్ల నిర్మాణాలు అసంపూర్తిగా నిలిచాయి,**

**బిబిప్రమాదం జరగకముందే మేల్కొనాలి, - బిబిపిల్లల తల్లిదండ్రుల్లో భయాందోళన,**



**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి జూన్ 24,**
ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను పంపించాలంటే పిల్లల తల్లిదండ్రులు 100 రకాలుగా ఆలోచించి ప్రైవేటు విద్యాసంస్థల వైపే ముగ్గు చూపుతున్న ఈ రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలు శిథిలావస్థకు చేరుకున్న పాఠశాలలకు ఈ పిల్లలను పంపాలంటే తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నట్లు తెలుస్తుంది, మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని అయ్యగారి పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రెండు బిల్డింగులు ఉన్నాయి, ఒక బిల్డింగు ఒక గదికే పరిమితం మరో, బిల్డింగు మరొగది, ఒక బిల్డింగ్ మాత్రం స్కూలు కట్టినప్పుడే నిర్మించారని ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. బిల్డింగ్ శిథిలావస్థకు రావడంతో పిల్లలు తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నట్లు అధ్యాపకులు తెలుపుతున్నారు. బిబిబి పాఠశాలలో 40 మంది విద్యార్థులు ముగ్గురు టీచర్లు ఉన్నారు. ఇప్పటి రోజుల్లో పిల్ ప్రభుత్వ బడులకు పంపాలంటేనే తల్లిదండ్రులు నాన్న రకాలుగా ఆలోచిస్తుంటే అయ్యగారి పల్లి గ్రామంలో 40 మంది విద్యార్థులు ఉండగా వారి కనీస ఏర్పాట్లు లేకపోవడంతో పిల్లల తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లు అసంపూర్తిగానే ఉన్నాయి. ఈజీఎస్ కింద రెండు మరుగుదొడ్లు స్కూల్లో ఉత్తర ఈశాన్యం వైపు నిర్మించారు. స్కూల్లో టీచర్లు విద్యార్థులు తల్లిదండ్రులు ఉత్తర ఈశాన్యంలో నిర్మించకూడదు అని చెప్పినా కూడా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు అక్కడే నిర్మించారు. ఆ నిర్మాణాలు అసంపూర్తిగా నిలిపివేశారు. జాతీయ రహదారి ఊరి నడి మధ్యలో ఉన్న పాఠశాలకు మరుగుదొడ్లు లేకపోయేసరికి పాఠశాలకు వచ్చే పిల్లలు మహిళా టీచర్లు చాలా ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ఎప్పుడో కట్టిన మరుగుదొడ్లు అవి కూడా శిథిలావస్థకు చేరాయని ఉపాధ్యాయురాలు తెలిపారు. శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు బండి లక్ష్మారెడ్డి 9వేల రూపాయల విలువగల పాఠ్యపుస్తకాలు నోటుబుక్కులు, పెన్నులు పెన్సిళ్లు వితరణగా ఇచ్చారు. ఇవి ఇచ్చేటప్పుడు పాఠశాల ప్రధాన అధ్యాపకురాలు బడిగది సెథిలావస్థలో ఉంది, డోర్నకల్ శాసనసభ్యులు శాసనసభ ఉపసభాపతి డాక్టర్ రామచంద్రనాయక్ దృష్టికి తీసుకెళ్లండి అని చెప్పినట్లు ఆమె తెలిపారు. అధ్యాపకులతో పాటు పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు నూతన బిల్డింగు నిర్మిస్తే బాగుంటుంది అని పిల్లలు కూడా 40 మంది పాఠశాలకు వెళ్తున్నారు వీటిని దృష్టిలో పెట్టుకుని అయినా ప్రభుత్వం త్వరలో నూతన బిల్డింగ్ నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన నిష్కళంక దేశభక్తుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ

**-బీజేపీ మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్**

**బయ్యారం,తోవ్వ,జూన్ 23.**
దేశం కోసం ఆత్మ బలిదానం చేసుకున్న ఏకైక జాతీయ పార్టీ అధ్యక్షులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని బీజేపీ బయ్యారం మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ అన్నారు.370 ఆర్టికల్ రద్దు కోసం బలిదానమయ్యారని అని అన్నారు.తన జీవిత సర్వస్వం సిద్ధాంతానికే అంకితం చేయడమే కాకుండా ఆ సిద్ధాంతం కోసం అధికార పదవులను కూడా త్రుణప్రాయంగా త్యజించిన మహనీయుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని స్మరించుకున్నారు. సోమవారం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి ఈ సందర్భంగా నాయిని శ్రీనివాస్ బయ్యారం బీజేపీ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పార్టీ కార్యకర్తలతో కలిసి నామలపాడులో మొక్కలు నాటారు.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ దేశం కోసం చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.ఒక్క మాటలో చెప్పాలంటే తన జీవితాన్ని సిద్ధాంతానికి అంకితం చేయడమే కాకుండా అదే సిద్ధాంతం కోసం పదవులను సైతం త్రుణప్రాయంగా వదిలేసిన మహనీయుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ.370 ఆర్టికల్ ను రద్దు కోసం కలలు కన్న ఒకే దేశం,ఒకే జెండా,ఒకే రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకొచ్చిన మహనేత ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని భారతదేశం ఆర్థిక స్వావలంబన సాధించాలని నిరంతరం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ తపిస్తే... మేక్ ఇన్ ఇండియాతో ఆయన కలలను సాకారం చేసి సిద్ధాంతాల అమలుకు పరిపూర్ణంగా కట్టుబడి పనిచేస్తున్న గొప్ప నాయకుడు మోదీ.మోదీ నాయకత్వంలో భారత్ ఆర్థిక ప్రగతిలో అగ్రదేశాలతో పోటీ పడుతోంది.దేశ ప్రజలంతా



మోదీ సర్కార్ కు అండగా నిలిచి భారత్ ను విశ్వగురు స్థానంలో నిలపాలనే లక్ష్యంలో భాగస్వాములు కావాలని కోరుతున్నానని ఊకె రామ్మూర్తి అన్నారు.ఈ కార్యక్రమంలో కురియాల చంద్రయ్య,జెర్రీ పోతుల శ్రీనివాస్,బానోత్ రమేష్,బొల్లి రామ్మూర్తి,తొట్టి గంగరాజు,మోకాళ్ళ విశ్వేశ్వరరావు,నద్దునూరి మంగమ్మ,వర్స లక్ష్మయ్య, బూతు అధ్యక్షులు ఊకె రమణ తదితరులు పాల్గొన్నారు.

## యపిఎస్ రెడ్యాల పాఠశాలలో ఏకరూప టీ షర్ట్స్, టై బెల్ట్ లు పంపిణీ



**తోవ్వ, ప్రతినిధి. జూన్ 23**
తెలుగు సమితి అఫ్ నేబ్రాస్కా, స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ సమితి వారి ఆధ్వర్యంలో సంగీత దర్శకుడుచక్రి జన్మ దినం సందర్భము గా సోమవారం మహబూబాబాద్ మండలం ,రెడ్యాల ప్రాథమికొన్నత పాఠశాల లో ఏకరూప టీ షర్ట్స్ టై బెల్ట్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు పాక రాజేశ్వరి మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ వారు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులపై చూపించే ఔదార్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మినిమమ్ వెజెస్ అడ్వైజరి బోర్డు మాజీ చైర్మన్ సామ వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల తల్లి తండ్రులు ప్రభుత్వ పాఠశాల పై నమ్మకము ఉంచి పాఠశాల లో చేర్పించాలన్నారు భవిష్యత్తులో పాఠశాలకు నా వంతు సహకారం ఉంటుంది అని తెలిపారు స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద పిల్లలకు అన్ని రకాలుగా సహకారం అందించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు బుధవారము, శనివారము వేసుకునే విధంగా ప్రోత్సహించాలనే సదుద్దేశంతో ప్రవేట్ పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాల ఉండే విధం గా ఏకరూప టీ షర్ట్స్, టై బెల్ట్ లు 25000 వేల రూపాయలు విలువైనవి 80 మంది విద్యార్థుల కు అందివ్వడం జరిగింది అని అన్నారు ప్రభుత్వ పాఠశాల పై నమ్మకము ఉంచి విద్యార్థుల ను పాఠశాల లలో విద్యార్థుల ను చేర్పించాల న్నారు .ఈ కార్యక్రమంలో కంబాలపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుఉప్పలయ్య స్ఫూర్తి ఎడ్యుకేషన్ కోశాధికారి ఆకుల శ్రీకాంత్ తెలంగాణ సాంస్కృతిక కళా బృందం అధ్యక్షులు కొలిశెట్టి సత్యనారాయణ ఉపాధ్యాయులు సరిరాం విజయ రజిత ఉమ శివ నవీన ప్రత్యుస పాలుగోన్నారు

## ఇందిరమ్మ గృహాల ఎంపికలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టాలి

**- బిజెపి మండల అధ్యక్షులు చందు రాజ్ కుమార్ యాదవ్**

**- రావిరాల, రాజుల కొత్తపల్లి చెరువుల పునరుద్ధరణ చేపట్టకపోతే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం**

**తొవ్వ, నెల్లికుదురు, జూన్ 23**
ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు ఎంపికలో అర్హులకు కాకుండా అన అర్హులను ఎంపిక చేసి అవకతవకలకు పాల్పడ్డారని తక్షణమే విచారణ చేపట్టి నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని బిజెపి మండల అధ్యక్షులు చందు రాజ్ కుమార్ యాదవ్ అధికారులను కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బాలరాజుకు బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు పర్నే ప్రభాకర్ రెడ్డి, జిల్లా నాయకులు నల్లని పాపారావు తోపాటు మండల నేతలతో కలిసి పలు డిమాండ్లతో కూడినవినతి పత్రం అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులఎంపికలో భూస్వామ్య వర్గాలకు, ఆర్థికంగా స్థిరపడ్డ వారికి ఇందిరమ్మ గృహాలు మంజూరు చేశారని మండిపడ్డారు. గ్రామాల్లో అనేకమంది నిరుపేదలు గృహాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నేతలకే ఇండ్లు మంజూరు చేశారని ఆరోపించారు. అంతేగాకుండా గత ఆగస్టు మాసంలో కురిసిన భారీ వర్షాలకు తెగిన రావిరాల రాజుల కొత్తపల్లి చెరువులను నేటికీ పునరుద్ధరణ చేయకపోవడంతో రైతన్నలు పంటలు పండక పట్టణాలకు వలసలు వెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీ ఎమ్మెల్యేలకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే పునరుద్ధరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే గ్రామాల రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేపా రాష్ట్ర కార్యదర్శి తోట రమేష్ రావిరాల గ్రామ శాఖ అధ్యక్షులు రాచ యాకిరెడ్డి, బీజేవైఎం




జిల్లా నాయకులు జాటోత్ యుగంధర్,, మండల నాయకులు కుక్కల ఐలయ్య బీజేవైఎంమండల అధ్యక్షులు బాదావత్ సురేష్ నాయక్, రామోజీ, జవహర్లాల్ తదితరులున్నారు.

## రేవంతన్న ప్రభుత్వానికి రైతులందరూ అండగా ఉండాలి

**బిబి15 ఎకరాల వరకు రైతు భరోసా ప్రభుత్వం**

**బిబిఇప్పటికే 10 ఎకరాలు ఉన్న అందరికీ భరోసా**

**మండల యూత్ అధ్యక్షులు డాక్టర్ దడగల శరత్**



**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి జూన్ 23,**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇస్తున్న రైతు భరోసాను 15 ఎకరాలు ఉన్న రైతులందరికీ రైతు భరోసా ఇస్తున్నట్లు ప్రస్తుతం ప్రకటించిందని రైతులందరూ రేవంతన్న ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని మండల యూత్ అధ్యక్షులు డాక్టర్ దడిగల శరత్ అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో తొవ్వ ప్రతినిధి తో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు వర్షాకాలం పెట్టుబడి సాయం కింద పది ఎకరాలు ఉన్న రైతులందరికీ రైతు భరోసా నిధులు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి సారధ్యంలో రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయడంతో పాటు ఇప్పుడు రైతు భరోసా, మహిళలకు ఉచిత రవాణా, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తూ ప్రజలకు చేరువలో ఉన్నదని అన్నారు. గూడు లేని నిరుపేదలకు ఐదు లక్షల రూపాయల తోటి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని అన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి జేజేలు పలుకుతున్నారని పేర్కొన్నారు.

## మండలంలో అన్ని గ్రామ పంచాయితీలలో సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



**బయ్యారం,తోవ్వ,జూన్ 23.**
బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్ ఆదేశానుసారం మండలంలో గ్రామపంచాయతీలో నెలకొన్న స్థానిక ప్రజా సమస్యలపై సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి నిలిచిపోయిందని పంచాయతీలకు నిధులు ఇవ్వడంలేదని,పారిశుధ్యం పడకేసిందని,వీధి దీపాల నిర్వహణ సరిగాలేక పల్లెలు అంధకారంలో ఉంటున్నాయని,భారాస హయాంలో ఇచ్చిన ట్రాక్టర్లకు డీజిల్ కూడా అందించలేని పరిస్థితి ఉందని,పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక భారం పెరిగిందని,స్థానిక సంస్థల ఎన్నికలు వస్తే బిల్లుల విడుదల మరింత కష్టతరం అవుతుందని,మాజీ సర్పంచులు సైతం బిల్లులు రాక ఆందోళన చెందుతున్నారని,అనతి కాలంలో సమస్యలు పరిష్కరించపోతే రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అడిదెల వీరభద్రం,యరసంగి పాపయ్య,నీలారపు సంపత్,రచ్చ చంద్రమౌళి, పోతుగంటి గణేష్,కసనబోయిన సతీష్ యాదవ్, కీర్తి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## బి జే పి ఆధ్వర్యంలో డా. శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుక



**తొవ్వ, నర్సింహులపేట, జూన్ 23**
మండల కేంద్రం లోడాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (బలిదాన్ దివాస్ ) సందర్భంగా ఆయన చిత్రపటానికి బిజెపి మండల అధ్యక్షులు సూరబోయిన సతీష్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షుడు సూరబోయిన సతీష్ మాట్లాడుతూ ఏక్ దేశ్ మే దో విధాన్ , దో ప్రధాన్, దో నిషాన్ నహీ చెలేగా.. నహీ చెలేగా.ఈ నినాదం వినగానే మన కళ్ల ముందు కదులుతారు దేశ సమైక్యత కోసం ప్రాణాలర్పించిన మహా నేత.. దేశంలో జాతీయవాద రాజకీయానికి ఆ మహనీయుని అంకురార్పన ఇవాళ బి జే పి పార్టీ రూపంలో మహా వృక్షంగా విస్తరించడం ఈనాడు మనం ప్రత్యక్షంగా చూస్తున్నాం.. ఆర్టికల్ 370 ని రద్దు చేసి జమ్మూకాశ్మీర్ ను దేశంలో సమైక్య భాగంగా గుర్తించాలంటూ ఉద్యమించిన మహానేత ఆయన.. బీజేపీ పార్టీ మాతృ సంస్థ భారతీయ జన సంఘ్ బీజేఎస్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన దివస్ (జూన్ 23, 1953) సందర్భంగా ఆ మహానీయునికి నివాళులు అర్పించి గుర్తు చేస్తుకుందాం.. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మేరుగు యాకయ్య, మండల ఉపాధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు నెలకుర్తి శారద రెడ్డి, బూత్ అధ్యక్షులు బానోత్ రమేష్, నన్నేబోయిన ఉమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది

# మహబూబాబాద్, తొర్రూరు పట్టణాలకు వెళ్లే రహదారి పునర్నిర్మాణం చేపట్టాలి

### రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కలిసి వినతి పత్రం అందించిన

### మాల మహానాడు జాతీయ కార్యదర్శిఆ శోద భాస్కర్



**తొవ్వ, నెల్లికుదురు, జూన్ 23** జిల్లా కేంద్రమైన మహబూబాబాద్, డివిజన్ కేంద్రమైన తొర్రూరు పట్టణాలకు మధ్యలో ఉన్న రహదారి పూర్తిగా దెబ్బతిని గుంతల మయంగా తయారైందని తక్షణమే పునర్నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆ శోద భాస్కర్ కోరారు. సోమవారం రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని మంత్రి స్వగృహానికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ మహబూబాబాద్, తొర్రూరు పట్టణాలకు మధ్య ఉన్న గ్రామాల్లోని ప్రజలు వివిధ పనుల నిమిత్తం వెళు_న్న క్రమంలో నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర సేవల నిమిత్తం వెళ్లడానికి సమయం ఎక్కువ పడుతుండడంతో మధ్యలోనే మృతి చెందుతున్న సంఘటనలు లేకపోలేదన్నారు. అంతేకాకుండా తొర్రూరు, మహబూబాబాద్ ప్రాంతాలకు వెళ్లే వారికి రాత్రి 8: గంటల తర్వాత బస్సులు నడపకపోవడంతో గ్రామాలకు చేరుకోవడం ఇబ్బందిగా మారుతుందని తక్షణమే డిపో మేనేజర్లకు ఆదేశాలిచ్చి 10 గంటల వరకు బస్సులు నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపిస్తేనే

# గ్రామాలు ఆదర్శంగా అభివృద్ధి చెందుతాయి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నాగయ్య




**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :జూన్ 23**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో గెలిస్తేనే గ్రామాలు ఆదర్శవంతంగా అభివృద్ధిలో ముందుకు పోతాయని గెలుపే లక్ష్యంగా సిపిఎం శ్రేణులు కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.నాగయ్య పిలుపునిచ్చారు. స్థానిక ఎం.జి ఫంక్షన్ హాల్ లో సిపిఎం మండల రాజకీయ శిక్షణ తరగతులు రెండో రోజు సోమవారం ఉత్సాహ పూరితంగా జరిగాయి. రాజకీయ శిక్షణా తరగతులకు ముఖ్య వక్తగా హాజరై మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుండి నిస్వార్థంగా పనిచేసే సిపిఎం అభ్యర్థులను ప్రజలు ఆదరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో రామన్నపేట మండలంలో అధిక గ్రామాల్లో గెలిపించి విజయ దంకా మోగించాలన్నారు. నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ ప్రభుత్వం ఆవలంబించే ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టి పోరాటం చేస్తుందన్నారు. "ఊర్లో పెళ్ళికి కుక్కల హడావిడి" అన్నచందంగా ఐదు సంవత్సరాల పాటు పట్టణాల్లో, ఇతర వ్యాపార వ్యాపకాల్లో ఉండి ఎన్నికల రాగానే డబ్బులు,మద్యం వెదజల్లుతూ గ్రామ ప్రజలను మాయచేసేందుకు ప్రయత్ని స్తున్నారని అన్నారు. అలాంటివారిని గెలిపిస్తే కాంట్రాక్టులు, కమిషన్లతో గ్రామాన్ని దోచుకు తింటారు. ప్రజల పక్షాన ప్రశ్నించే ప్రజా నాయకులను కమ్యూనిస్టులను ఆదరించాలని పిలుపునిచ్చారు. సిపిఎం కార్యకర్తలు గ్రామాల్లో స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో సత్తాచాటెందుకు క్షేత్రస్థాయిలో పనిచేయాలని అన్నారు.

**రామన్నపేట మండలంలో ప్రజా సమస్యలు**

**పరిష్కరించాలి సిపిఎం జిల్లా కార్యదర్శి వరకు**

**సభ్యుడు జల్లల పెంటయ్య**

మండలంలో అర్హులైన పేదలందరికీ రాజ కీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య అన్నారు.రామన్నపేట మండ లంలో గత కాలం నుండి అనేక సమస్యలు పేరుకుపోయాయని వాటి పరిష్కారంకోసం ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలుగా మార్చి నూతన భవనం నిర్మించాలని, దశాబ్దాలుగా పూర్తి కానీ ధర్మారెడ్డి పల్లి, పిలాయిపల్లి కాల్వలు పూర్తి కాక రైతాంగం ఇబ్బంది పడుతుంది.గ్రామాల్లోకి లింకు రోడ్లు దెబ్బతిని ప్రయానాలు నరక కూపాలుగా మారాయని అన్నారు. గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడవకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు కావున వెంటనే నడపాలని అన్నారు. మండల వ్యాపిత సమస్యలు పరిష్కరించాకుంటే రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, బల్గురి అంజయ్య,మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి, బోయిని ఆనంద్, కందుల హనుమంతు,కల్లూరి నగేష్, జంపాల అండాలు,మండల కమిటీ సభ్యులు గన్నేబోయిన విజయభాస్కర్, గౌరిగే సోములు, బావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్,ఎండీ రషీద్,బోడిగే రజిత,వేముల సైదులు, మేడి గణేష్, ఆవనగంటి నగేష్,శాఖ కార్యదర్శులు మునికుంట్ల లెనిన్, అంబటి మల్లారెడ్డి, గోగు లింగస్వామి, పులి బిక్షం, తాళ్లపల్లి జితేందర్, శానాగొండ వెంకటేశ్వర్లు, గుండాల ప్రసాద్,కొమ్ము అంజమ్మ ,ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్, యువజన సంఘం నాయకులు మెట్టు శ్రవణ్ కుమార్, శానగొండ వెంకటేశ్వర్లు, పుట్టల ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్ పై అమెరికా దాడిని నివసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధం

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :జూన్ 23**

ఇరాన్ దేశంపై అమెరికా దాడిని నిరసిస్తూ రామన్నపేట సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ సెంటర్లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లేల పెంటయ్య మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాద కాంక్షతో చమురు నిక్షేపాలు కలిగిన అరబు దేశాలపై ఆర్థిక ఆంక్షలు పెడుతూ, ఆయుధాలతో వ్యాపారం చేస్తూ యుద్ధాన్ని ప్రేరేపిస్తుందని అన్నారు. పాలస్తీనాలోని గాజుపై దాడి చేసి వేలాదిమంది ప్రాణాలను పొట్టన పెట్టుకున్న ఇజ్రాయిల్ దేశం వెనకాల అమెరికా హస్తం ఉందని ఆరోపించారు. అమెరికా యుద్ధం యుద్ధోనుమాదంతో మూడో ప్రపంచ యుద్ధం జరిగే ప్రమాదం ఉందని మూడో ప్రపంచ యుద్ధం వస్తే మానవ విధ్వంసం తప్పదని దీనికి ప్రపంచ దేశాలు వ్యతిరేకంగా ఉద్యమి స్తున్నాయని అన్నారు .భారత ప్రజలు కూడా అమెరికా యుద్ధం ఉన్మాదాన్ని వ్యతిరేకిస్తూ ఇరాన్, ఇరాక్,పాలస్తీనా దేశాలకు అండగా నిలబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, బల్గురి అంజయ్య,మండల కార్యద ర్శివర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి, బోయిని ఆనంద్, కందుల హనుమంతు,కల్లూరి నగేష్, జంపాల అండాలు,మండల కమిటీ సభ్యులు గన్నేబోయిన విజయభాస్కర్, గౌరిగే సోములు, బావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్,ఎండీ రషీద్,బోడిగే



రజిత,వేముల సైదులు, మేడి గణేష్, ఆవనగంటి నగేష్,శాఖ కార్యదర్శులు మునికుంట్ల లెనిన్, అంబటి మల్లారెడ్డి, గోగు లింగస్వామి, పులి బిక్షం, తాళ్లపల్లి జితేందర్, శానాగొండ వెంకటేశ్వర్లు, గుండాల ప్రసాద్,కొమ్ము అంజమ్మ, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్, యువజన సంఘం నాయకులు మెట్టు శ్రవణ్ కుమార్, శానగొండ వెంకటేశ్వర్లు, పుట్టల ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి



**యాదాద్రి జిల్లా:వలిగొండ: తోవ్వ ప్రతినిధి: జూన్ 23**

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని అరూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల స్థలాలలో ఆయన కొబ్బరికాయ కొట్టిభూమి పూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు, బండారు మహిపాల్ రెడ్డి, కొడితాల కర్ణాకర్, సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల బాలరాజు, పోలపాక నరసింహ, దామర అంజయ్య, మాజీ సర్పంచ్ చెమ్మయ్య, జినుకల మల్లేష్, ఆకుల మత్స్యగిరి, మర్రి ముత్యాలు, పాల సంఘం డైరెక్టర్ బుర్ర శ్రీశైలం, రెబ్బాస్ సత్తయ్య, రెబ్బాస్ నరేష్, జినుకల నాగరాజు, ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు బదుగుల రాజు, పోలేపాక సునీల్, కొప్పుల మదు, జోల సిద్దయ్య, బోగారం ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సింగారంలో ఎంపీ నిధులతో సీసీ రోడ్డు పనుల ప్రారంభం



**బయ్యారం,తోవ్వ,జూన్ 23.**

బయ్యారం మండలంలోని సింగారం గ్రామపంచాయతీ నందు మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాం నాయక్ తమ నిధులలో పది లక్షల సిసి రోడ్డు పనులకు గ్రామ అభివృద్ధి కి సపవత్ రాందాస్ నాయక్ సహకారంతో సోమవారం సిసి రోడ్డు పనులను ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, బయ్యారం సొసైటీ డైరెక్టర్ సీతారాం రెడ్డి,మన జిల్లా కార్యదర్శి భూక్య శివ నాయక్, గ్రామ అధ్యక్షుడు గంగావత్ రవి నాయక్, మాజీ ఎంపిటిసి గంగావత్ గోపాల్ నాయక్, కొత్తపల్లి సీతారాములు, చాట్ల వెంకన్న, తోలం బుచ్చి రాములు,చెరుకుపల్లి రవి, బదావత్ లాల్య నాయక్, కళ్యాణ్, చుంచు రాంబాబు, గుగులోత్ మహేష్ నాయక్, మంగీలాల్, చుంచు సంపత్, బానోతు మహేష్ నాయక్, బిక్కు నాయక్, నునావత్ విజయ్, నరేందర్, సంతోష్, జీనుగు వెంకన్న, భీముడు నాయక్, సైదులు, కుర్సం రవి,భావ్సింగ్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత



**యాదాద్రి జిల్లా,:రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జూన్ 22**

రామన్నపేట మండలంలోని నీర్నేముల గ్రామానికి చెందిన నోముల రవి వర్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందిమల్ల యువసేన వ్యవస్థాపకులు కందిమల్ల గోపాల్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. మృతుని కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఆదుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చల్లా సత్య ప్రకాష్, నోముల నరసింహ, నోముల యాదగిరి, సత్యనారాయణ, నోముల ప్రవీణ్, నోముల విష్ణు, ముత్యాల శివ, స్వామి, శివకుమార్, సాయిలు, సత్తయ్య పాల్గొన్నారు.

## ఆడుతూ ..పాడుతూ చెప్పడమే కాదు ఆచరణలో చూపిస్తాం

### ప్రభుత్వ సాంస్కృతిక సారధి ఉద్యోగి పిల్లలు ప్రభుత్వ బడిలోకి

### కొలిశెట్టిని అభినందించిన అధికారులు ఉపాధ్యాయులు



**తొవ్వ ,మహబూబాబాబాద్ ,జూన్ 23:** ఆడుతూ పాడుతూ సాంస్కృతిక కళల తో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకి తీసుకొని వెళ్లడమే కాదు వాటిని ఆచరణలో చూపిస్తేనే ప్రభుత్వం పై నమ్మకం పెరుగుతుందని ఆచరించారు మానుకోట సాంస్కృతిక సారధి కోలిశెట్టి సత్యనారాయణ ఇటీవల సంస్కృతిక సారథి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బడి బాట కార్యక్రమం లో భాగంగ మహాబూబాబాద్ జిల్లా లో ప్రభుత్వ పాఠశాల బలోపెతానికై ఊరూర ,వాడవాడల ప్రభుత్వ ఉపాధ్యాయుల సహకారంతో కళాజాత కార్యక్రమము నిర్వహించి ప్రజలను ప్రభుత్వ పాఠశాలలో అందించే మెరుగైన విద్యను అభ్యాసం చేయాలని చైతన్య పరచడం జరిగింది.ఇదే క్రమంలో ప్రభుత్వ విద్యావిధానాలు , ఉపాధ్యాయుల పనితీరు పై పూర్తి విశ్వాసం తో తన కూతురు, భవిష్య పటేల్ ను బంగారు భవిష్యత్తు కోసం మండల ప్రాథమిక పాఠశాల కంబాలపల్లి నాల్గో వ తరగతిలో లో అడ్మిషన్ తీసుకొని ఆదర్శంగా నిలిచారు . ఈ నేపథ్యం లో పాఠశాల అభివృద్ధి కోరకు రూ 20,000 వితరణ చేసి నోట్‌బుక్, పెన్నులు, పెన్సిలను అందించారు .ఈ కార్యక్రమములో డీఈవో రవీందర్రెడ్డి, జిల్లా పౌరసంబంధాల అధికారి రాజేంద్ర ప్రసాద్, బిసి సంక్షేమ అధికారి నరసింహారావు కంబాలపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ పూర్ణ చందర్,స్ఫూర్తి ఫౌండేషన్ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి కంబాలపల్లి ప్రాథమి ఉన్నత పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు మైస శ్రీనివాస్ ప్రాథమికపాఠశాల ఉపాధ్యాయ బృందం ఆవునూరి రవి రాధిక సువర్ణ శ్రీజ కంబాలపల్లి గ్రామ ప్రజలు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# గ్రీవెన్స్ దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో



తొవ్వ మహబూబాబాద్, జూన్.23: ప్రజలు ప్రజావాణిలో ఇచ్చిన పిర్యాదులు దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మ చారీతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా... గూడూరు మండలం ఎపూరు గ్రామంలోని రేకులతండ కు చెందిన భానోత్ మోతిరాం గత 50 సంవత్సరాల నుండి సర్వే నెం.664/2 లో గల రెండున్నర ఎకరాల భూమిని తన పేరు మీద పట్టా చేసి ఇవ్వాలని కోరారు.మహబూబాబాద్ పట్టణంలోని కె.జి.బి.వి లో ఎస్.కె. షహీన్,ఎ .నాగమణి హెడ్ కుక్ అసిస్టెంట్ గా తాము కొంత కాలం పనిచేశామని అట్టి కాలానికి జీతం ఇంతవరకు ఇవ్వలేదని, అట్టి కాలానికి నా జీతాన్ని ఇప్పించగలరని కోరారు.గార్ల మండలం సీతంపేట గ్రామానికి చెందిన బానోత్ కృష్ణ చైతన్య తను నిరుద్యోగినని, తన బ్రతుకు దెరువుకు ఆధారంగా ఏదైనా ఉపాది కల్పించాలని కోరారు. మహబూ బాబాద్ మండలం కంబాలపల్లి గ్రామానికి చెందిన వంగూరి శ్రావంతి తను తన భర్త నుండి విడాకులు పొంది ఒంటరిగా పాపతో జీవిస్తున్నాని, పాపను పోషించుకోవడానికి బ్రతుకు దేరువుగా ఏదేని ఒక కాంట్రాక్ట్ ఉద్యోగాన్ని ఇప్పించగలరని కోరారు. మరిపెడ మండలం నీలకుర్తి గ్రామం రేఖ్యా తండాకు చెందిన బానోత్ బాలు తనకు ఉన్న భూమి సర్వే నెంబర్ కొత్త పాస్ బుక్ లో ప్రభుత్వ భూమి అని పడిందని, అదే సర్వే నెంబర్ తో పాత పాస్ బుక్ లో పట్టా భూమి అని ఉండెనని, నాకు నా తల్లి తండ్రుల నుండి సంక్రమించిన వారసత్వ భూమి తన తమ్ముడి పాస్ బుక్ లో పట్టా భూమి అని తన పాస్ బుక్ లో ప్రభుత్వ భూమిగా పడిందని నా సమస్య పరిష్కరించి సరిచేసి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్బంగా వివిధ శాఖలకు సంబందించి వచ్చిన ( 106 ) దరఖాస్తులను సబంధిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారం కొరకు ఆదేశించారు.ఈ ప్రజావాణిలో జెడ్.పి సీ ఈఓ పురుషోత్తం, డి.ఆర్.డి.ఓ మధుసూధనరాజు, హౌసింగ్ డి.ఈ రాజయ్య, ఏ.డి.సర్వే ల్యా%శీ%డ్ నరసింహ మూర్తి, డి.ఎం.ఇండస్ట్రీ శ్రీమన్నారాయణ, బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ డెవలప్మెంట్ అధికారులు నరసింహస్వామి, శ్రీనివాసరావు, శ్రీనివాస్, డి.పి.ఓ హరిప్రసాద్,డి. హెచ్.ఓ మరియన్న, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, ఎల్.డి.ఎం. సత్యన్నారాయణ మూర్తి, పెన్షన్ అధికారి శంకర్, కలెక్టరేట్ ఏ.ఓ పవన్ కుమార్, సి.సెక్షన్ సూపరింటెండెంట్ వినోద్, భూభారతి కోఆర్డినేటర్ సురేష్, మండలాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లాలో పారదర్శకత లోపిస్తున్న ప్రజావాణి

**కలెక్టర్ ఉన్నత అధికారులు వేదికపై శాఖల ఉన్నత అధికారులు మాత్రం దుమ్మా**

**అటెండర్లు జూనియర్, అసిస్టెంట్లు, ఆఫీస్ సిబ్బంది కి పిర్యాదులు అందజేత**

**పరిష్కారం చూపని సమస్యలు ..పేరుకుపోతున్న వినతులు**

తొవ్వ ,మహబూబాబాద్ ,జూన్ 23: పారదర్శకంగా ప్రజల సమస్యలు విని వాటికి పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వ అధికారులతో కలిసి ఏర్పాటు చేసుకున్న ప్రజా కార్యక్రమమే ప్రజావాణి గ్రీవెన్స్ లో అధికారులు ప్రజల సమస్యలు విని పిర్యాదులు స్వీకరించి వాటికీ వెనువెంటనే పరిష్కారం చూపడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. అందుకే ప్రతి జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి పిర్యాదుల కోసం జిల్లా పాలనా అధికారి కలెక్టర్ స్థాయిలో ఇతర శాఖల ఉన్నత అధికారులు , సమిష్టిగా అందుబాటులో వుండీ వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం కోసం అన్ని శాఖల ఉన్నత అధికారులు కలిసి ప్రతి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఖచ్చితంగా ఉండాలని నియమం ఆదేశాలు ఉన్నాయ్. ఇది రాష్ట్రంలో 32 జిల్లాలో జరుగు తుంది ఇంచుమించు అన్ని జిల్లాలో పారదర్శకంగా జరగడానికి జిల్లా పాలనాధికారి కలెక్టర్ ఇతర శాఖల అధికారులకు సమన్వయంతో ముందుకు వెళుతారు ,కానీ మహబూబాబాద్ జిల్లాలో మాత్రం అందుకు విరుద్ధంగా జిల్లా పాలనాధికారి ఆదేశాలు పాటించనట్టే కనిపిస్తుంది కలెక్టర్ అదనపు కలెక్టర్లు ఉన్నత అధికారులు వేదికపై కూర్చొని సమస్యలతో వచ్చిన ప్రజలవద్ద పిర్యాదులు స్వీకరించి ఆయా శాఖల అధికారులకు అందజేయాలని పిలిస్తే మాత్రం శాఖల అధికారులు లేకపోవడం తో కింది స్థాయి అధికారులకు ఇవ్వడం వారికీ సమస్య పై అవగహన లేకపోవడం వెరసి ఎక్కడ వేసిన పిర్యాదు అక్కడే ఉంటుంది ,ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో కేవలం అటెండర్లు జూనియర్, అసిస్టెంట్లు, ఆఫీస్ సిబ్బంది తోనే ఎక్కువ గా నడుస్తుందని ప్రజలు చర్చించుకు టున్నారు . అధికారులకు బదులుగా సిబ్బంది



జిల్లాలో జరుగుతున్న ప్రజావాణి కొత్త గా కలెక్టర్ జిల్లాకి వచ్చినప్పుడు లేదా ఏదైనా ప్రభుత్వ కార్యక్ర మాలకు ఖచ్చితంగా హాజరుకావాలని ఆదేశాలు ఉంటే మాత్రమే ఆయ శాఖల అధికారులు హాజరవుతు మిగిలిన సమయంలో ఎక్కడ వుంటారో... ఎప్పుడు వస్తారో సిబ్బందికి కూడా అంతు చిక్కకుండా ఆయా శాఖల అధికారులు తిరుగుతుంటారు... ఇక అధికారులు ఎక్కడ అని అడిగితే ఇప్పుడే బయటకు వెళ్లారు లేదా ఫీల్డ్ లో ఉన్నారనే సమాధానం ఎదురవు తుంది ,ఇందులో కొంతమంది ఫీల్డ్ అధికారులు (మెట్రాలజీ , ఫుడ్ ఇన్స్పెక్టర్ , రవాణా శాఖ , జిల్లా డ్రగ్స్ కంట్రోలర్ ,మొదలగునవి) వీరు కుడా ప్రజావాణిలో అందుబాటులో ఉండాలి కానీ వీరు రారు కింది స్థాయి సిబ్బంది హాజరవుతారు, జిల్లా మెట్రాలజీ అధికారి రెండు జిల్లాలకు ఇంచార్జ్ కావడం తో అయన ఆఫీసులో పనిచేసి సిబ్బంది మాత్రమే హాజరవుతారు . ఎప్పుడు చుసిన ఫీల్డ్ లోనే ఉంటారని అంటారు కానీ జిల్లాలో మాత్రం తూనికలు కొలతల అసమానతలు అలాగే వుంటూ ప్రజలను నిలువునా దోచేస్తున్నారు కాలం చెల్లిన కాంటాలు అందుకు నిదర్శనం ఇక ఫుడ్ ఇన్స్పెక్టర్ ఎప్పుడు వస్తారో ఎప్పడు వెలుతారో ఎవరికీ తెలియదు. జిల్లాలో మాత్రం ఆహార భద్రత మాత్రం గాలికి వదిలేసారు . డ్రగ్స్ కంట్రోలర్ , మెడికల్ షాపుల తనిఖీ కనిపించడం లేదు . ఇక మండల స్థాయి లో అధికారులు రావలసి ఉండగా వారు కూడా కేవలం జూనియర్ సీనియర్ అసిస్టెంట్లను పంపి ... ప్రజావాణి ని మమ అనిపిస్తున్నారు ,ఇలా చేయడం వల్లే జిల్లా లో ప్రజావాణి పారదర్శకత లోపిస్తుందని ఇప్పటికైనా జిల్లా పాలనాధికారి అధికారుల తో సమన్వయపరిచి ప్రజావాణి ని పారదర్శకంగా జరిగేలా చూడాలని జిల్లా ప్రజల విజ్ఞప్తి

# బాల వికాస ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం




తొవ్వ, దంతాలపల్లి, జూన్. 23 మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలకేంద్రం లో బాలవికాస ఆధ్వర్యంలో అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సెంటర్ నుండి బాలవికాస వీధి వరకు ర్యాలీని నిర్వహించి సమావేశము ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఉమ్మడి మండలంలో నుండి వితంతువులు వందమంది వరకు హాజరై వారి యొక్క సాధక బాధలను చెప్పుకొని చాలా దుఃఖించారు. వారికి బాలవికాస అండగా ఉండి వారికి ఎన్నో రకములైనటువంటి ధైర్యం చెప్పి సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నారని, మరియు ఆర్థికంగా కూడా వారి పిల్లలకు వారికి సహాయాన్ని అందించడం వల్ల పిల్లలను చదివించు కుంటు న్నామని బాలక్కను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సెంటర్ మేనేజర్ కందునూరి సుకన్య మాట్లాడుతూ వితంతువుల దినోత్సవం International Widows Day)ప్రతి సంవత్సరం జూన్ 23న జరుపుకుంటారని పపంచవ్యాప్తంగా ఇది జనరల్ అసెంబ్లీ ద్వారా ఐక్యరాజ్య సమితి (United Nations) 2010లో అధికారికంగా ప్రకటించింది. వితంతువులు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, మానసిక సమస్యలపై అవగాహన పెంచడం,వారికి న్యాయం, హక్కులు, జీవితోన్నతి కల్పించాలనే లక్ష్యంతో ఈ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. చాలా దేశాల్లో వితంతువులు వైవాహిక హక్కులు, ఆస్తి హక్కులు కోల్పోతున్నారు.వితంతువు అవడం ద్వారా జరిగే వివక్ష, ఒంటరితనం, పేదరికం వంటి సమస్యలపై ప్రపంచాన్ని దృష్టి పెట్టేలా చేయడం.పునర్వివాహం, విద్య, ఉపాధి అవకాశాలు కల్పించాలనే అవశ్యకతను తెలియ చేయాలని భారతదేశంలో వితంతువులు చాలా మంది సాంస్కృతికంగా, ఆచారాలతో దూరంగా ఉండే పరిస్థితి ఉంది. ఇటువంటి పరిస్థితులను మారుస్తూ:వితంతువులు దయ, సహానుభూతి మాత్రమే కాదు, అవకాశాలు, గౌరవం, మద్దతుకూడా అర్హులు.వారికి సమానత్వం, గుర్తింపు, భవిష్యత్తు మాటలను చూపించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి అమ్మవారు అయినటువంటి ఆలంపల్లి హిమాదేవి -వీరభద్రం అయ్యగారు ముందుండి వారి అందరికీ బొట్టు పూలు గాజులను అందించి వారికి ధైర్యాన్ని బొట్టు పూలు గాజులకు అందరూ అర్హు లేనని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలవికాస బాలవికాస జనవికాస సంస్థ ప్రతినిధులు అయినటువంటి కందనూరి సుకన్య, మార్గం శోభారాణి, గుగ్గిళ్ళ స్వర్ణలత, స్వరూపారాణి, విలేజ్ లీడర్స్ అయినటువంటి అంకం వెంకటరత్నం, చలమల్ల నిర్మల, అక్కెర ఊర్మిళ, తుమ్మనాగలక్ష్మి, కుంభాల నాగలక్ష్మి, సావిత్ర, అలివేల, రేణుక, సరిత, వారణాసి పద్మ, సుభద్ర, బండి సోమక్క, వితంతువులు మహిళలు 100 వందమంది పాల్గొన్నారు

# కర్మన్ ఘాట్ క్రాంతి నగర్ నందు నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం పనులను పరిశీలించిన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు



తొవ్వ : 23 జూన్,ఎల్బీనగర్ ప్రతినిధి ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చంపాపేట డివిజన్ పరిధిలోని కర్మన్ ఘాట్ క్రాంతి నగర్ నందు నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు జరుగుతున్న పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గతంలో మీరు ఇట్టి కాలనీకి సీ.సీ.కెమెరాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.అలాగే మరికొన్ని సీ.సీ.కెమెరాలు మంజూరు చేయాలని కోరారు.అలాగే ఇట్టి దేవాలయం అభివృద్ధి కోసం మీ యొక్క సహాయ సహకారాలు ఉండాలని కోరారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి దేవాలయం చాలా అద్భుతంగా నిర్మిస్తున్నారని కొనియాడారు.తప్పకుండా దేవాలయం అభివృద్ధి కోసం తన వంతు సహాయసహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు.అలాగే మరికొన్ని సీ.సీ.కెమెరాలు మంజూరు చేస్తామని తెలిపారు.పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ భారస పార్టీ నాయకులు కృష్ణమాచారి,చీర శ్రీనివాస్,ఎల్.బి.నగర్ నియోజకవర్గ భారస పార్టీ యువజన అధ్యక్షులు రవి ముదిరాజ్,డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు రాజిరెడ్డి,మహిళా అధ్యక్షురాలు రోజారెడ్డి నాయకులు ఉమ మహేశ్వర్,మల్లేష్ గౌడ్,సదానంద్ రెడ్డి,అంజిరెడ్డి,సత్తిరెడ్డి,సురేందర్ రెడ్డి,రమాదేవి, చందు,మధు,రాజశేఖర్ మరియు క్రాంతి నగర్ కర్మాన్‌ఘాట్ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ సత్యనారాయణ గౌడ్,కాలనీ ప్రెసిడెంట్ ఆనంద్,ప్రధాన కార్యదర్శి దివాకర్ ,అమర్నాథ్, శ్రీరామదాసు శ్రీనివాస్,జ్ఞానేశ్వర్,మల్లారెడ్డి,కుమారస్వామి,వెంకటేశ్వర్ రెడ్డి, నర్సిరెడ్డి ,దేవాలయ కమిటీ సభ్యులు మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించి సాయం అందించిన జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి, దాట్ల మాజీ ఎంపీటీసీ కొమ్మినేని సతీష్



తొవ్వ, దంతాలపల్లి, జూన్. 23 మండలంలోని దాట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యస్సిసెల్ ఉప అధ్యక్షుడు కాయిత సురేష్ అన్న కాయిత రమేష్ వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించగా... నేడు రమేష్ కుటుంబ సభ్యులను మరియు దాట్ల గ్రామానికి చెందిన (లక్ష్మీపురం మాజీ పంచాయతీ కార్యదర్శి కీ.శే?? వెంకన్న తల్లి) పేర్ల గండమ్మ మరణించగా నేడు ఇరు కుటుంబాలను కలిసి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం కాయిత రమేష్ కుటుంబానికి 50కేజీల సన్న బియ్యం, పేర్ల గండమ్మ కుటుంబాన్ని ఆర్థికసాయం చేసిన జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి మాజీఎంపీటీసి కొమ్మినేని సతీష్ ఈకార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మద్రు శ్రీనివాసరావు, కంసాని వెంకటరెడ్డి, పొడిశెట్టి వెంకట నారాయణ,గ్రామ యూత్ అధ్యక్షుడు చిట్యాల యాకాంబరం, మండల యూత్ ప్రధానకార్యదర్శి కాయిత శ్రీను, గ్రామ పార్టీ ఉప అధ్యక్షుడు మిడితపల్లి వీరన్న, యస్సి సెల్ అధ్యక్షుడు పోలేపంగు ఇద్దులు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షరీఫ్, పంజ శ్రీను, మండల యూత్ నాయకులు నర్కుటి సాయి, అబ్దుల్, పేరాల శ్రీధర్, జైపాల్, జనార్ధన్,చింత సంతోష్, పేర్ల రాజా, మిడితపల్లి వెంకటయ్య,కాయిత సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడతలో అందరికీ ఇళ్ల పట్టాలు

## మాజీ ఎంపిటిసి తిమ్మాపురం మహేందర్ రెడ్డి



యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి :జూన్ 22 మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానీ వారికి రెండో విడతలో ఇండ్లు మంజూరు అవుతాయని ఎవరూ అధైర్య పడొద్దు అని మాజీ ఎంపిటిసి తిమ్మాపురం మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు నకరేకల్ లోని మినీ స్టేడియంలో మంత్రి, ఎమ్మెల్యే సమక్షంలో ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు.మండలంలోని వెల్లంకి గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి మరియు సీనియర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పున్న రమేష్ సమక్షంలో అందజేశారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గొల్ల కురుమల హక్కుల సాధనకై సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేయాలి

**- జిఎంపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్.**

**- సంగం జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా పయ్యావుల మల్లయ్య, బొల్లం అశోక్.**




**తొవ్వ , మహబూబాబాద్ జూన్ 23 :** గొర్రెలు మేకల పెంపకం దారుల సమస్యలు గొల్ల కురుమల హక్కుల సాధనకై సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేయాలని.. గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా పయ్యావుల మల్లయ్య, బొల్లం అశోక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడత రవీందర్ తెలిపారు. సోమవారం 2వ సంఘం మహాసభలలో ఉడుత రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో నిత్యం గొర్రెల పెంపకం దారుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు ఉధృతం చేయాలని నూతన జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు కమిటీకి సూచించారు. జిల్లాలో 559, 1016 జీవోలను పటిష్టంగా అమలు జరిపేలా చూడాలని వారు అన్నారు. 50 సంవత్సరాల నుండి నా గొర్రెల కాపరులకు వృత్తిదారుల పెన్షన్ 3 వేల రూపాయలు ఇవ్వాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో పెట్టిన తీర్మానాలు మహబూబాబాద్ మండలానికి పశువుల ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించాలి. పర్మినెంట్ డాక్టర్ను కేటాయించాలని... గొర్రెల కాపర్లపై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాలను అరికట్టాలని... గ్రామాలలో ఉన్న వీధి కుక్కలను ప్రభుత్వమే అరికట్టాలని... గ్రామాల్లో ఉన్న గొర్రెలు మేకలకు ప్రభుత్వం ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని ...ఈ తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. ఈ మహాసభలో మహబూబాబాద్ జిల్లా నూతన కమిటీగా జిల్లా గౌరవ అధ్యక్షులుగా చలగొల్ల మల్లయ్య, జిల్లా అధ్యక్షులుగా పయ్యావుల మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బొల్లం అశోక్, జిల్లా ఉపాధ్యక్షులుగా కొమ్మనబోయిన యాకయ్య, ఇమ్మడి గోవిందు, దూదిమెట్ల మోహన్ రావు, సహాయ కార్యదర్శులుగా గంద్రకోటి కుమార్ , కేశబోయిన మల్లయ్య, చిన్నాల కట్టమల్లు కోశాధికారిగా కుండే అశోక్, సోషల్ మీడియా కన్వీనర్ గా నేతుల రాకేష్, జిల్లా కమిటీ సభ్యులుగా, మంచాల హరీష్ ఎద్దు ఐలయ్య పరిషబోయిన మహేష్, కొండ రాము ,మానక సురేందర్, పూజారి వెంకటేష్, నూకల లక్ష్మీనర సయ్య, సత్తిదోని, గుదే రమేష్, గుండెబోయిన సత్యనారాయణ, సురబోయిన బిక్షపతి, కొమ్ము రమేష్, భారీ రమేష్, మంచాల శ్రీశైలం, గజ్జి మహేష్, తండ మహేష్ , గజ్జి మల్లేష్, రెండు కో ఆప్షన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన జిల్లా కమిటీకి రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర కమిటీ పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు

# చిట్టీల పేరుతో 4 కోట్ల టోకరా ఉడాయించిన వ్యాపారి'

**మిర్యాలగూడలో ఘరానా మోసం**

**తొవ్వ , ప్రతినిధి జూన్ 23:** రాబోయే భవిష్యత్తు అవసరల కోసం పిల్లల ఉన్నత చదువులకోసం కొందరు, ఆడపిల్లను అత్తారింటికి పంపడం కోసం మరికొందరు ఇలా చెప్పుకుంటూ పోతే మధ్యతరగతి కుటుంబీకులు భవిష్యత్తు ప్రణాళికలకు నెలవారి చిట్టీలపైనే ఎక్కువగా ఆధారపడతారు. దీనిని ఆసరాగా చేసుకుని ప్రజలను నమ్మించి వారి వద్ద నుంచి భారీ ఎత్తున డబ్బు వసూలు చేసి పరారైన ఘటన నల్గొండ జిల్లా మిర్యాలగూడలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం, నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్?కు చెందిన కటకం సైదిరెడ్డి గత 30 ఏళ్లుగా బియ్యం వ్యాపారం చేస్తూ, మరోవైపు చిట్టీల పేరుతో ప్రజలను నమ్మించాడు. 45 మంది బాధితుల నుంచి చిట్టీల పేరుతో రూ.1.50 కోట్ల కాజేసి గుట్టు చప్పుడు కాకుండా కుటుంబంతో సహా ఈనెల 10న నిందితుడు పరారయ్యాడని బాధితులు తెలిపారు. ఇంటికి తాళం వేసి ఉండడం, ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ చేసి ఉండడంతో మోసపోయామని బాధితులు గ్రహించి అతని ఇంటి ఎదుట ఆందోళనకు దిగారు. అనంతరం టూ టౌన్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు ఇంకా ఫిర్యాదు చేయని అనేక మంది బాధితుల నుంచి సుమారు రూ.4 కోట్లు పైనే కాజేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ, . కూలీనాలీ చేస్తూ రూపాయి రూపాయి కూడేసి చిట్టీలు కట్టామని




సైదిరెడ్డి ఇలా మోసం చేస్తాడని ఊహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు నిందితుడిపై తగిన చర్యలు తీసుకొని తమ డబ్బులు ఇప్పించాలంటూ వేడుకుంటున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# కేసముద్రం లో జనసంఘ్ వ్యవస్థాపకుడు డా.శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ 72 వ వర్ధంతి వేడుకలు.



**.తొవ్వ,కేసముద్రం,జూన్ 23:**కేసముద్రం మండల బిజేపి అధ్యక్షుడు ఉప్పునూతల రమేష ఆధ్వర్యంలో జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ 72 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సంద ర్భంగా ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ కాశ్మీర్ కోసం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఎన్నో పోరాటాలు చేశారన్నారు.నేడు భారతదేశంలో కాశ్మీర్ అంతర్భాగంగా ఉందంటే ముఖర్జీ బలిదానమే ప్రధాన కారణమన్నారు .దేశవ్యాప్తంగా అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి తన ప్రాణాలు అర్పించిన గొప్ప జాతీయవాది ముఖర్జీ అని కొనియాడారు..జిల్లా కౌన్సిల సభ్యుడు పొదిల నరసింహారెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ తొలి పరిశ్రమల మంత్రి డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ భారతీయ జనసంఘ్ స్థాపకుడిగా జాతీయ రాజకీయ చరిత్రలో ఒక ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించారు.న్యాయవాది మరియు విద్యావేత్త అయిన శ్యామా ప్రసాద్ ముఖర్జీ విద్య, రాజకీయాలు, సమాజం మరియు సంస్కృతి రంగాలలో గణనీయమైన కృషి చేశారు. జమ్మూ,కాశ్మీర్ భారత యూనియన్‌తో పూర్తిగా ఏకం కావడానికి కూడా ఆయన కృషి చేశారు అని అన్నారు.కేసముద్రం ఎఎం సి మాజీ చైర్మన్ మాట్లాడుతూ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ పోరాట స్ఫూర్తి తో నేడు ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ఆర్టికల్ 370 రద్దు చేసి ఆయనకు ఘననివాళి తెల్పి గుర్తు చేసారు...బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బోగోజు నాగేశ్వరచారి కార్యక్రమ వందన సమర్పణ సందర్భముగా మాట్లాతూ డాక్టర్ ముఖర్జీ దేశానికి సేవ చేయడంలో చూపిన అంకితభావాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తూ ఆయన ఎటువంటి అధికార పదవులను కోరుకోకుండా జాతీయ సమస్యలను పరిష్కరించడానికి ఆయన చూపిన అచంచలమైన సంకల్ప శక్తిని ఆయన గుర్తు చేసుకున్నారు.. వ్యక్తిగత ప్రయోజనాల కంటే దేశానికి ప్రాధాన్యత ఇస్తూ డాక్టర్ ముఖర్జీ ఆదర్శాల నుండి ప్రేరణ పొందాలనిబిజెపి కార్యకర్తలను కోరారు..ఈ కార్యక్రమంలో జిల్లా బలిదాన్ దివాస్ కో కన్వీనర్ గాంధీ వెంకట్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శులు బోనగిరి ఉపేందర్, నాయకులు మల్యాల రాములు,బచ్చు లక్ష్మినారాయణ,జుజ్జురి వీరభద్రచారి ,చంద్రకళ, సింగంశెట్టి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలలో ఇందిరమ్మ ఇంటి సంబరాలు

**హర్షం వ్యక్తం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు - కేతిడి వీరారెడ్డి**

**తొవ్వ, ప్రతినిధి, చెన్నారావుపేట, జూన్ 24:** పేదోడి కళని నేడు ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేస్తుందని పల్లెల్లో ఇందిరమ్మ ఇండ్ల పండుగ సంబరాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ నాయకులు అన్నారు.ఇందిరమ్మ ఇండ్లతో పేదోడి కల సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని కాంగ్రెస్ మండలంలోని ఝల్లి గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ లబ్ధిదారులు అంబాల స్వరూప దామోదర్ ఇందిరమ్మ గృహ నిర్మాణ ముగ్గు పోసి భూమి పూజలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను ప్రతి పేద వాడికి అందించాలనే సంకల్పంతో ఉందని వారు అన్నారు.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి సహకారంతో నియోజకవర్గం లోని గ్రామాలలో ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ సంక్షేమ ఫలాలు అందుతాయని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ నాయకులు, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, గ్రామ అధ్యక్షుడు బాధవత్ బాలు నాయక్, సొసైటీ డైరెక్టర్ దొంతం ^బోయినా కొమ్మలు,అంబాల రవి,జక్క వెంకన్న,జరుపుల ప్రవీణ్,జక్క రవి, మేర్గు బాబు,సురేష్, దేశెట్టి



రాకేష్, రఫీ, అతహర్,మెండే విజేందర్ మరియు ఇందిరమ్మ లబ్ధిదారులు, అధికారులుతదితరులు పాల్గొన్నారు..

## 100 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా రంగోలి కార్యక్రమం



**తొవ్వ,కేసముద్రం, జూన్ 23**:కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోగల సోమవారం నాడు ఉదయం సమయంలో 100 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కార్యాలయం ముందు రంగోలి కార్యక్రమంలో ఆర్పీలు, అందరూ పాల్గొని ముగ్గులు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అనసూర్య,సంధ్య ,సునీత, షప్య, స్వర్ణలత,లక్ష్మి,శ్రీలత,రమేష్,సుశీల,రామ్మూర్తి,వెంకటేశ్వర్లు,నర్మద సాగర్, వార్డ్ ఆఫీసర్ సింగిని ప్రభాకర్, మున్సిపల్ కార్యాలయం సిబ్బంది సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అనిశా అధికారులకు పట్టుకుబడిన హైదరాబాద్ సహాయక ఇంజనీరు

**తొవ్వ : 23 జూన్,ఎల్బీనగర్ ప్రతినిధి**



ఫిర్యాదుదారునికి సంబంధించిన బిల్లులను ప్రాసెస్ చేసి సంబంధిత పై అధికారులకు పంపంపించడానికి అధికారికంగా సహాయం చేసేందుకు ఫిర్యాదుదారుని నుండి రూ.15,000/- (ఇతపూర్వమే రూ.5000/- తీసుకుకున్నది) లంచం తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారులకు పట్టుకుబడిన హైదరాబాద్, అంబర్ పేట, గోల్నాక, నెహ్రూ నగర్, వార్డ్ నంబర్ -2 లోగల హై.మ.న.పా.సం. కార్యాలయం లోని సహాయక ఇంజనీరు టి. మనీషా.ఒకవేళ ఏ ప్రభుత్వ సేవకుడు అయినా లంచం అడిగినట్లయితే ప్రజలు దయచేసి తెలంగాణ అవినీతినిరోధకశాఖ వారి టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు డయల్ చేయండి.అంతే కాకుండా వివిధ సామజిక మధ్యమాలయిన వాట్సాప్ ( 9440446106) ఫేస్ బుక్ (Telangana ACB), ఎక్స్ (@Telangana ACB) మరియు వెబ్ సైట్ ( %acb.telangana. gov.in ) ద్వారా కూడా తెలంగాణ అనిశా ను సంప్రదించవచ్చును. ఫిర్యాదుధారుల / బాధితుల వివరములు గోప్యంగా ఉంచబడును అని అధికారులు తెలిపారు

## మా ఊరికి ప్రైవేట్ స్కూల్ బస్సులు రావద్దు

**పుల్లెంల గ్రామ ప్రజలు సమిష్టి నిర్ణయం**




**తొవ్వ,జూన్ 23.మునుగోడు:** చండూరు మండలం పుల్లెంల గ్రామం లో సోమవారం ఉదయం గ్రామానికి వచ్చిన ప్రైవేటు స్కూల్ బస్సును గ్రామ ప్రజలు అడ్డుకున్నారు. తమ గ్రామానికి ప్రైవేట్ స్కూల్ బస్సులు రావద్దని పిల్లలందరినీ ప్రభుత్వ బడికె పంపిస్తామన్నారు. తమ పిల్లలను ప్రైవేటు స్కూలుకు పంపించామని బస్సు ముందు బెటాయించారు. మా పిల్లల్ని ప్రైవేట్ స్కూళ్లకు పంపించి డబ్బును వృధా చేసుకోము వారూ సమిష్టి నిర్ణయం తీసుకున్నారు .

## రైతు వేదికలలో రైతు భరోసా సంబురాలు.

**-రైతులతో రాష్ట్ర ముఖ్యమంత్రితో ముఖాముఖీ కార్యక్రమం.**

**బయ్యారం,తోవ్వ,జూన్ 23.**



రైతులతో రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖాముఖీ కార్యక్రమం నేడు సాయంత్రం 5 గంటలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు రాష్ట్రమంతటా వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా రైతు వేదికలలోని రైతులతో "రైతు భరోసా పథకం" పై ముఖా-ముఖీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందనిఈ కార్యక్రమాన్ని బయ్యారం మండలంలోని కొత్తపేట రైతు వేదిక, బయ్యారంలోని రైతు వేదిక ద్వారా జరుగుతుందని ప్రజా- ప్రతినిధులు, రైతులు పై రెండు రైతు వేదికల్లో కొత్తగా ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా ఈ కార్యక్రమాన్ని వీక్షించగలరని అన్ని గ్రామాల నుండి ప్రజా ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమం విజయవంతం చేయ్యాలని మండల వ్యవసాయ అధికారి రాంజీ ఒక ప్రకటనలో తెలిపారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

# తిమ్మరహని పహాడ్ లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

## ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



**తోవ్వ,ప్రతినిధి, చెన్నారావుపేట, జూన్,24:** చెన్నారావుపేట మండలాన్ని అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీది.చెన్నరావుపేట మండలంలోని ప్రతి తండా,గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికతో పని చేయడం జరిగింది.గెలిచిన ఎమ్మెల్యే తన సొంత మండలానికి 18 నెలల కాలంలో ప్రత్యేకంగా ఎన్ని నిధులు తెచ్చాడో ప్రెస్ మీట్ ద్వారా ప్రజలకు చెప్పాలి. చెన్నారావుపేట మండలంలోని పది తండాలకు బీటీ రోడ్లను 9 కోట్లతో మంజూరు చేస్తే నేడు వాటన్నింటినీ రద్దు చేసిన ఘనత గేలిచిన ఎమ్మెల్యేది. సొంత ఏజెన్సీ కోసం, కాంట్రాక్టర్ పనుల కోసం తండాలకు మంజూరైన బీటీ రోడ్లను రద్దు చేశారు.నేను తెచ్చిన నిధులతోనే గెలిచిన ఎమ్మెల్యే, బీటీ రోడ్ల పనులు చేస్తున్నాడు. నేను మంజూరు చేసిన బ్రిడ్జిలను చెక్ డ్యాములను బీటీ రోడ్లను కమిషన్ల కోసం అమ్ముకుంటున్నారు.చెన్నారావుపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల ప్రజలను రాజకీయాల కోసం పదవుల కోసం ఓట్ల కోసం వాడుకుంటున్నారు. నేను ఓటమి చెందినప్పుడు బాధపడలేదు కానీ ఇప్పుడు అభివృద్ధి నిలిచిపోయిన ఒదుకు బాధపడుతున్నాను.. నాడు నేను శాసనసభ్యుడి గా ఉన్నప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని ఒప్పించి ఇరిగేషన్ మరియు పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ల ద్వారా ప్రత్యేక జీవో నెంబర్ 396 %ఒ% 20 ద్వారా బ్రిడ్జిల నిర్మాణానికి 35 కోట్లా రూపాయల నిధులు తీసుకు రావడం జరిగింది.నాడు అసాధ్యం అనుకున్న బ్రిడ్జి నిర్మాణాన్ని మొండి పట్టుదలతో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ద్వారా ఇంటర్ స్టేట్ పర్మిషన్ తీసుకొని హైడ్రాలిక్ క్లియరెన తోపాటు అన్ని అనుమతులను తీసుకువచ్చాను .రెండు మండలాలను అనుసంధానం చేస్తూ మూడు వారదుల నిర్మాణానికి పూర్తిస్థాయి అనుమతులు తీసుకువచ్చినా.18 నెలలు గడిచినా కూడా బ్రిడ్జిల్లా పనులు ప్రారంభం కాకపోవడం దురదృష్టకరం.ఈ ప్రాంత ప్రజల దీవెనలతో కేసిఆర్ గారి అసీస్సులతో గెలిచిన అనతి కాలంలోనే ఎన్నడూ లేని విధంగా చెన్నారావుపేట మండలాన్ని,నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపించినా.పాకాల రంగాయ చెరువు ప్రాజెక్టు, జిల్లాహాస్పిటల్ %ఒ% మెడికల్ కాలేజ్ , నర్సింగ్ కళాశాల హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్ , %ూజ,ూ,దీజ%,గురుకుల పాఠశాలలు ,కళాశాలలు ఏర్పాటు చేశాం. చెన్నారావుపేట మండల కేంద్రంలో డబుల్ రోడ్డు సెంట్రల్ లైటింగ్ కు నిధులు,రైతు వేదికలు,గోదాములు, పల్లె దావకానలు, వివిధ గ్రామాలకు డబుల్ రోడ్లు,బీటీ రోడ్లు, సిసి రోడ్లతో పాటు , చెక్ డ్యాం కం..బ్రిడ్జి లాంటి చరిత్రలో నిలిచిపోయే అభివృద్ధి పనులను చేశాం .ఎన్నికలు ఎప్పుడు వచ్చినా చెన్నారావుపేట మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చినా ఆరు గ్యారెంటీలు 420 హామీల పైన ప్రజలు నిలదీయాలి.గ్రామాలలో, తండాలలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి.రైతు భరోసాను ఎన్నికల భరోసాగా మార్చి, సంక్షేమ పథకాల పేరుతో ఎన్నికల్లో లబ్ది పొందాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఇంచార్జ్, మాజీ జెడ్పిటిసి, మాజీ ఎంపీపీ, మండల పార్టీ నాయకులు, క్లస్టర్ బాధ్యులు , మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా మరియు యువజన సంఘాల బాధ్యులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఒకే రాజ్యాంగం ,ఒకే ప్రధాని, ఒకే చట్టం ఉండాలని ఆశించిన

# గొప్ప జాతీయవాది శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ

### శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ త్యాగం మరువలేనిది - బిజెపి నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్

**తొవ్వ, ప్రతినిధి, నర్సంపేట, జూన్ 24:** భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గం కార్యాలయంలో బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ (జనసంఘ్) వ్యవస్థాపకులు గారి వర్ధంతి బలిదాన్ దివాస్ సందర్భంగా బీజేపీ నాయకులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం బూత్ 171,172,178 ,168, 148,151, 179 బూతులలో మొక్కలు నాటడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడుతూ... దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ గారని , నెహ్రూ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ఆర్టికల్ 370 చట్టాన్ని వ్యతిరేకిస్తూ , కేంద్రమంత్రి పదవి కి రాజీనామా చేసి జనసంఘ్ ను స్థాపించి దేశంలో ఒకే రాజ్యాంగం ,ఒకే ప్రధాని, ఒకే చట్టం ఉండాలని ఆశించిన గొప్ప జాతీయవాదని, వారి స్పూర్తి తోనే మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ గారు ఆర్టికల్ 370, 35 -ఏ రద్దు చేయటం జరిగిందని గుర్తుచేశారు,దేశ సమగ్రతను, ఐక్యతను కాపాడేందుకు వారి చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి ప్రేరణాత్మకం, విలువలు కోసం కట్టుబడిన వారి జీవితం మనకు స్ఫూర్తిదాయం అని అన్నారు, ఈ కార్యక్రమంలో... సీనియర్ నాయకులు మల్యాల వినయ్ కుమార్, మాజీ కౌన్సిలర్ బోడ గోల్యా నాయక్,జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్,నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, మహిళా మోర్చా నాయకురాలు మార్త సంధ్యారాణి, బీజేవైఎం జిల్లా నాయకులు జూలూరి మనీష్ గౌడ్, అచ్చ దయాకర్, కొంకీస విగ్నేష్ గౌడ్,చిలువేరు అన్వేష్ నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, కందగట్ల నాగరాజు, పోనుగోడు రవీంద్ర చారి, తౌటమ్ నిశాంత్, ముత్యాల



శ్రీనివాస్, మాస్ శివ, చేను నరేష్, తప్పెట్ల సతీష్, శ్రీకాంత్ మరియు కార్యకర్తలు మొదలగు వారు పాల్గొన్నారు.

## జులై 3,4 తేదీల్లో (ఇంజనీరింగ్,డిగ్రీ,పీజీ, ప్రొఫెషనల్ )

# విద్యా సంస్థల 48 గంటల బంద్



**తొవ్వ, జూన్ 23 :** ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ, ప్రొఫెషనల్ విద్యా సంస్థల 48 గంటల బంద్ (జూలై 3,4) నిర్వహిస్తున్నట్లు జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఎస్.నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.సుమంత్, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ కె.స్వాతి లు పిలుపునిచ్చారు. సోమవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మాట్లాడుతూ విద్యారంగం పై ప్రభుత్వ వివక్ష కారణంగా రాష్ట్రంలో సుమారు 8000 వేల కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ నిధులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. గత కొన్ని నెలలుగా విద్యార్థి సంఘాలు, విద్యార్థులు అనేక రూపాలలో విజ్ఞప్తులు ఇచ్చిన ప్రభుత్వం బకాయిలు విడుదల చేయ కుండా నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య, వివక్ష చర్యల మూలంగా విద్యార్థులు వారి తల్లి తండ్రులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సంక్షేమాన్ని గాలికొదిలిన ప్రభుత్వ తీరును నిరసిస్తూ, తక్షణమే పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 3,4 తేదీలలో 48 గంటల బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మక పథకంగా ప్రచారం చేసుకుంటున్న ఓవర్సీస్ విద్యార్థుల స్కాలర్షిప్ బకాయిలు కూడా విడుదల చేయలేదని అన్నారు. రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళాశాలలలో అశాస్త్రీయంగా పెంచిన ఫీజులు పెంచారని, దీని వలన విద్యార్థులపై తీవ్ర భారం పడిందని అన్నారు. తెలంగాణలో అనేక ఇంజనీరింగ్ కళాశాలలో నిబంధనలకు విరుద్ధంగా డొనేషన్ల పేరుతో లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారనీ, అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారని మండి పడ్డారు. డొనేషన్ల దందా చేస్తున్న ఇంజనీరింగ్ కళాశాల పై స్పెషల్ విజిలెన్స్ బృందాలతో విచారణ చేయాలని డిమాండ్ చేశారు. మరివైపు ప్రభుత్వ విద్యా సంస్థల్లో, వసతి గృహాలలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని, మంత్రులు, ప్రభుత్వ పెద్దలు మాత్రం చోద్యం చూస్తున్నారని అన్నారు. తక్షణమే పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని, విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థి ఆగ్రహానికి గురి కావలసి ఉంటుందని హెచ్చరించారు. జార్జిరెడ్డి పి. డి.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శులు మందా సురేష్, రుక్మత్ పాషా, గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎస్.అంజి, జిల్లా కోశాధికారి ధనుష్, నాయకులు నవీన్, లోకేష్, వెంకటేష్, పవన్, బాలకృష్ణ, సాగర్, విజయ్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగ్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

**రంగారెడ్డి తొవ్వ ప్రతినిధి:**



అల్కపూరి కాలనీలో టీ న్యాబ్, నార్సింగ్ పోలీసుల జాయింట్ ఆపరేషన్.

30 లక్షల విలువైన %ూజూ% పిల్స్, కొకైన్ స్వాధీనం.ఒక నైజీరియన్ తో పాటు.. ఇద్దరు లోకల్ పెడ్లర్స్ అరెస్ట్.. మణికొండ లో ఓ లగ్జరీ ఫ్లాట్ అడ్డాగా డ్రగ్స్ దందా.గోవా నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి హైదరాబాద్ లో అమ్ముతున్న ముఠా.విస్డం ఒనేకా, మణికొండ కి చెందిన గోపిశెట్టి రాజేష్, వెస్ట్ గోదావరికి చెందిన బొమ్మ దేవర వీరరాజు ను అదుపులోకి తీసుకున్న పోలీసులు.నకిలీ పాస్ పోర్ట్ తో హైదరాబాద్ కు వచ్చిన కేటుగాడు. అప్పటి నుండి హైదరాబాద్ లో ఉంటున్న నైజీరియన్. గోవా నుండి డ్రగ్స్ స్మగ్లింగ్. విచారణ లో వెలుగులోకి సంచలన విషయాలు..మొయినాబాద్ పరిధి అజీజ్ నగర్ లోని ఫాం హౌజ్ లో మే 29న నిర్వహించిన రేవ్ పార్టీకి డ్రగ్స్ సరఫరా చేసిన ముఠా.మే 31న మంగళగిరి లో ఫణి రాజ్ అనే వ్యక్తికి 15 గ్రాముల కొకైన్ సరఫరా.ఈ ముఠా నుంచి డ్రగ్స్ కొన్నవారిని గుర్తించిన పోలీసులు.డ్రగ్స్ కన్జ్యూమర్స్‌ఫణి రాజ్, పవిత్ర రెడ్డి, సతీష్, సదా శివ, సుధీర్,

## బరోసాపై స్పందన,రైతుతో ముఖ్యమంత్రి ముఖాముఖి




చొప్పదండిబీరాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బరోసా వల్ల వారికికల్గిన అనుభూతిని నేరుగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో మంగళవారం సాయంత్రం 6గంటలకు గుమ్లాపూర్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మీరు స్పందనను పంచుకోవాలని వ్యవసాయ విస్తరణధికారి మానస ప్రకటలో పేర్కొన్నారు. క్లస్టర్ పరిధి లోని గుమ్లాపూర్,చిట్యాల పెల్లి,మంగళపెల్లి రైతులు, నాయకులు.అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని.విజయవంతం చేయాలని కోరారు.

## గుగ్గిళ్లలో వెలుగుతున్న విధీ విదిన వెలుగుతున్నా విధి దీపాలు

**బెజ్జంకి జూన్ 23**



సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం లోని గుగ్గిళ్ల గ్రామంలో వీధి దీపాలు వెలగక నెలలు గడిచిపోయిన పంచాయితీ కార్యదర్శి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని ప్రజల నుండి తీవ్ర విమర్శలు వెత్తుతున్నాయి .శనివారం రోజన రాత్రి వెలగక మూడు ఇళ్లల్లో చోరీలు జరిగాయని, ప్రజలు చర్చించుకుంటున్నారు. దొంగతనం జరిగిన వెనువెంటనే సోమవారం విద్యుత్ దీపాలు వేయడం వల్ల రాత్రి సమయంలో పిల్లలు ముసలివారు వీధుల్లో పోవడానికి ఇబ్బందులు పడకుండా జాగ్రత్తగా కోసం అధికారులు స్పందించి గ్రామంలో వీధిలైట్లు వెలిగేంచెందుకు సహకరించిన పంచాయతీ కార్యదర్శి కృతజ్ఞతలు తెలిపారు.కానీ మన గ్రామంలో ఏదైనా సంఘటన జరగకముందు మన గ్రామంలో విద్యుత్ దీపాలు ఉంటే దొంగల్ని చూసే అవకాశం ఉండేదని గ్రామ ప్రజల నుంచి గుసగుసలు వినబడుతున్నాయి.

## యువత మాదకద్రవ్య అలవాట్లు వద్దు మంచిమనస్సే ముద్దు

### ఎస్. ఐ నరేష్ రెడ్డి

**చొప్పదండిబీ**యువత,విద్యార్థులు,మాదక ద్రవ్యాల దురలవాట్లకు దూరంగా ఉంటూ..మీ మనస్సును మంచిగా ఉంచుకోవాలని ఎస్. ఐ నరేష్ రెడ్డి సూచించారు. ఈ నెల 26న,అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం కారిక్రమంలో భాగంగా స్థానిక పోలీస్టేషన్ లో సిబ్బంది తో కలిసి మొక్కను నాటారు.తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మాదక ద్రవ్య నివారణ కారిక్రమంలో భాగంగా ప్రభుత్వ విద్యాశాఖ,వికలాంగ,సీనియర్ సిటిజన్స్, రాష్ట్ర స్కిల్ అండ్ నాలెడ్జ్.అకాడమీ సహకారం తో నషాముక్త్ భారత్ కరీక్రమాన్ని చేపట్టడం లో భాగంగా ఈ రోజు మొక్కలను నాటామన్నారు.సమాజంలో అందరూ తమవంతు బాధ్యతగా మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పాటుపడాలన్నారు కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146